రూ.50 లక్షల హవాలా నగదు స్వాధీనం

శేరిలింగంపల్లి, మార్చి 7: ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.50 లక్షల హవాలా నగదును రాయదుర్గం పోలీసులు సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. రాయదుర్గం మీదుగా భారీ ఎత్తున నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌వోటీ, రాయదుర్గం పోలీసులు కలిసి ఖాజాగూడ రహదారిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఖాజాగూడ రహదారిపై, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇన్నోవా క్రిస్టా వాహనంలో విక్రమ్ నగేశ్ అనే వ్యక్తిని గుర్తించిన పోలీసులు.. అనుమానంతో అతడి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న రెండు బ్యాగుల్లో రూ.50 లక్షల నగదు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. తాను హెచ్‌పీ గ్యాస్ డీలర్‌నని, సికింద్రాబాద్ నుంచి గుల్బర్గా వెళ్తున్నట్లు విచారణలో విక్రమ్ నగేశ్ తెలిపాడు. నగదుకు సంబంధించిన ఆధారాలు, బిల్లులు లేకపోవడంతో.. పోలీసులు విక్రమ్ నగేశ్‌ను అదుపులోకి తీసుకొని, వాహనం, నగదును సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును ఐటీ శాఖకు అప్పగిస్తామని, ఐటీ నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని పోలీసులు తెలిపారు.

HDFC BANK **HDFC బ్యాంక్ లిమిటెడ్**
We understand your world

#డి.నం.1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాబర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500016. మొబైల్: +91-9550038824

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
1. వీర పల్లి రవికాంత్ 2. వీర్ పల్లి ఉష్రా మహేదావి	04-07-2023	రూ. 80,91,994.21/-

స్థిరాస్తి వివరణ: యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ వద్ద గల విజయ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌లో ఉన్న, సర్వే నం. 125 & 126 లోని 2500 చదరపు గజాల మొత్తం విస్తీర్ణపు భూమి, ప్లాట్ నం.402 గల ఇంటి యావత్తు యొక్క టైటిల్ డీడ్ డిపాజిట్ ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం. 268, పశ్చిమం: 60 వెడల్పు రోడ్డు, ఉత్తరం: APSP భూమి, దక్షిణం: ప్లాట్ నం. 23.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **05 మార్చి 2024**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 05-03-2024 **అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్**

యువతి పేరుతో ట్రాప్.. హత్య కేసులో నిందితుల అరెస్టు

బండ్లగూడ, మార్చి 7: యువతి పేరుతో ట్రాప్‌చేసి.. ఓ యువకుడిని హత్య చేసిన ఐదుగురు నిందితులను గుర్తించిన అత్తాపూర్ పోలీసులు.. అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు యువకుల మధ్య తలెత్తిన గొడవ ఈ హత్యకు దారి తీసిందని పోలీసులు తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. బాలాపూర్‌కు చెందిన ఫహీం (23) పెయింటర్. గతనెలలో నిర్వహించిన జగ్నేకి రాత్‌లో యాసీన్ అనే యువకుడితో ఫహీంకు గొడవ జరిగింది. ఒకరినొకరు చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ విషయమై పెద్దలు రాజీ కుదిర్చినా.. వారిలో కోపాలు మాత్రం తగ్గలేదు. ఫాహీంను ఎలాగైనా చంపాలని యాసీన్ నిర్ణయించుకొని, అతడి స్నేహితులైన ఖురేషి, మహ్మద్ అబ్దుల్ మిన్‌హజ్, ఖయ్యూం, మహ్మద్ ఫహీంతో కలిసి హత్యకు కుట్రపన్నారు. ఇందుకోసం ఇన్‌స్టాగ్రామంలో ఒక యువతి ఫొటోతో ఫేక్ అకౌంట్‌ను తెరిచారు. ఆ అకౌంట్ ద్వారా ఫహీంతో రోజు యువతి మాదిరిగా చాటింగ్ చేశారు. కుట్రలో భాగంగా.. ఈ నెల ఐదో తేదీన సులేమాన్ నగర్‌లోని ఎంఎం పహాడ్ భార ఇమామ్ వద్దకు రావాలంటూ యువతి మాదిరిగా మెసేజ్ పెట్టి, ఫహీంను పిలిచారు. యువతి పిలుస్తున్నట్టుగా భావించిన ఫహీం అక్కడికి చేరుకోగానే.. యాసిన్ తన స్నేహితులతో కలిసి దాడిచేసి, హత్య చేశాడు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

పిస్తా హౌజ్ హోటల్‌పై దాడి కేసులో..

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిస్తా హౌజ్‌పై ఈ నెల 3వ తేదీన జరిగిన దాడి కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

అర్మేనియాలో ఉద్యోగం పేరుతో మోసం..

బంజారాహిల్స్, మార్చి 7: అర్మేనియా దేశంలో ఉద్యోగమంటూ ఇద్దరిని మోసం చేసిన ఏజెంట్‌పై ఫిలింనగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రాజమండ్రికి చెందిన జువ్వల జార్జ్ ముల్లర్‌కు.. షేక్‌పేటలో కిరీటీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న శ్రీనాథ్ పరిచయమయ్యాడు. అర్మేనియా దేశంలో ఉద్యోగాలు ఉన్నాయని, నెలకు రూ.60 నుంచి 75 వేల వరకు జీతం వస్తుందని శ్రీనాథ్ నమ్మబలికాడు. ఒక్కొక్కరికి రూ.2.54 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో.. తనతో పాటు తన స్నేహితుడు రూపేశ్ కుమార్‌కు కూడా ఉద్యోగం కావాలని జార్జ్ ముల్లర్ చెప్పాడు. ఈ మేరకు గతేడాది సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు వారిద్దరూ కలిసి శ్రీనాథ్‌కు రూ.5.లక్షలు చెల్లించారు. దీంతో ఇద్దరికీ వీసాలు రావడంతో.. సొంత ఖర్చుతో డిసెంబర్ 4న అర్మేనియా వెళ్లారు. అక్కడ దిగిన తర్వాత శ్రీనాథ్‌కు చెందిన ఓ ఏజెంట్ వారిద్దరినీ ఒక హాస్టల్‌లో ఉంచాడు. నెల రోజులు గడిచినా ఉద్యోగం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అక్కడ ఖర్చులు పెరిగాయి. దీంతో తిరిగి జనవరి 14న ఇండియాకు వచ్చేశారు. శ్రీనాథ్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. తమను మోసం చేశాడంటూ బాధితుడు జార్జ్ ముల్లర్ గురువారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. చీటింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆటోను ఢీకొట్టిన కారు.. ఆటో డ్రైవర్ మృతి

శేరిలింగంపల్లి, మార్చి 7: అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు.. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ప్రమాదం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం... పటాన్‌చెరు నివాసి మహ్మద్ మొయినుద్దీన్ (52) ఆటో డ్రైవర్. గురువారం ఉదయం 8.45 గంటల సమయంలో అతడు హెచ్‌సీయూ రహదారి మీదుగా లింగంపల్లి వైపు వెళ్తున్నాడు. హెచ్‌సీయూ డిపో వద్ద సిగ్నల్ పడటంతో ఆటోను ఆపాడు.. అదే సమయంలో మసీదుబండ నుంచి లింగంపల్లి వైపు వస్తున్న ఓ కారు.. వేగంతో దూసుకొచ్చి మొయినుద్దీన్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో నుంచి కింద పడిన మొయినుద్దీన్ తల డివైడర్‌కు తగిలింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి ఆటోడ్రైవర్లు అతడిని కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అతడి కుమారుడు మహమ్మద్ అంజాద్ పాషాకు కూడా సమాచారమిచ్చారు. అంజాద్ ఆస్పత్రికి వచ్చాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మొయినుద్దీన్ మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సాహితీ ఇన్‌ఫ్రాటెక్ కేసులో దర్యాప్తు వేగవంతం

- సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ సహా పలువురి ఇళ్లల్లో సోదాలు
- రూ.30 లక్షల నగదు, కీలక పత్రాలు స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 7 (నమస్తే తెలంగాణ): ప్రీ లాంచ్ ఆఫర్ల పేరుతో 2,728 మంది నుంచి కోట్ల రూపాయలు స్వాహా చేసిన సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కేసులో నగర నేర పరిశోధనా విభాగం దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గురువారం సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ నందు పూర్ణచందర్ రావు నివాసంతో పాటు పలు కార్యాలయాల్లో సీసీఎస్ పోలీసులు సోదాలు జరిపారు. అంతేకాకుండా.. సాహితీ ఇన్‌ఫ్రాటెక్‌కు చెందిన లక్ష్మీనారాయణకు భూమి విక్రయిస్తానంటూ డబ్బులు తీసుకుని.. మోసం చేసిన గేదెల శ్రీను బాబు సహా మరో ఐదుగురు ఫైనాన్సర్ల ఇండ్లు, కార్యాలయాలు.. మొత్తం 10 చోట్ల ఏకకాలంలో సోదాలు జరిపారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపించని రూ.30 లక్షల నగదుతో పాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. సాహితీ, అనుబంధ సంస్థలతో పాటు యాజమాన్యం, వారి కుటుంబీకులు, బంధువులు, స్నేహితుల పేర్లతో ఉన్న ఆస్తులను గుర్తించేందుకు ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. ఈ మేరకు సిట్ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్లోని సబ్- రిజిస్ట్రార్లకు లేఖలు రాశారు. ఆస్తులపై ఒక స్పష్టత వచ్చిన తరువాత వాటిని ఎటాచ్‌మెంట్ చేయాలని కోరుతూ ప్రభుత్వానికి సీసీఎస్ అధికారులు లేఖ రాయనున్నట్లు సమాచారం.

కారును ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్

చిన్నారి మృతి, పలువురికి గాయాలు

బండ్లగూడ, మార్చి 7: వాటర్ ట్యాంకర్ కారును ఢీకొన్న ఘటనలో చిన్నారి మృతి చెందింది. పలువురు గాయపడ్డారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని నవాబ్‌సాబ్ కుంట ప్రాంతానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు బుధవారం రాత్రి కారులో చిలుకూరు గ్రామంలో జరిగిన విందుకు హాజరయ్యారు. తిరిగి రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు. అర్ధరాత్రి సమయంలో హిమయాత్‌సాగర్ వద్ద సర్వీస్ రోడ్డు పైనుంచి కారులో వస్తున్నారు. కాగా, హిమయాత్‌సాగర్ వైపు వెళ్లే వాటర్ ట్యాంకర్ వేగంగా వచ్చి.. కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. ఓ చిన్నారి మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. వాటర్ ట్యాంక్ నడిపిన యాజమానిపై కేసు నమోదు చేశారు.

మహిళల విజయాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలి

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

జూబ్లీహిల్స్, మార్చి7: మహిళలు సాధిస్తున్న విజయాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉమెన్స్ డే వేడుకలను ప్రారంభించి.. ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ ఓ విక్రమ్ మాన్ సింగ్, జాయింట్ సీపీ (అడ్మిన్) జె.పరిమళ హనా నూతన్, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ డి.కవిత, సీఎస్‌డబ్ల్యూ డీసీపీ రష్మీ పెరుమాల్, సీఏడీవో సుధారాణి, జేఏవో ఉర్మిళ, సూపరింటెండెంట్ జ్యోతి, మినిస్టీరియల్ సిబ్బంది, మహిళా పోలీసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు

రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి

జూబ్లీహిల్స్, మార్చి7: శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. గురువారం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాచకొండ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సేవలు, సిబ్బంది పనితీరుపై సమీక్షించేందుకు మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కమిషనర్ తరుణ్ జోషి మహేశ్వరం శివాలయంలో శివరాత్రి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శాంతి భద్రతలతో పాటు మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

మండుతున్న ఎండ

జూబ్లీహిల్స్, మార్చి7: భానుడి ప్రతాపంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం నగరంలో గరిష్ఠం 37.3, కనిష్ఠం 23.9 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 25 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

చేతబడి తొలగిస్తామంటూ బురిడీ

10 తులాల బంగారంతో పాటు నగదు కాజేసిన దుండగులు

బంజారాహిల్స్, మార్చి 7: చేతబడి ప్రభావంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నావు.. దాని ప్రభావాన్ని తొలగిస్తాను.. అంటూ నమ్మించి బంగారంతో పాటు నగదును తీసుకుని మోసం చేసిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మినీ గుల్షన్ కాలనీ నివాసి నూర్‌భాను వసీమ్ టీచర్. అనారోగ్యం కారణంగా ప్రస్తుతం ఖాళీగా ఉంటోంది. కుటుంబ పోషణ కోసం ఇటీవల ఉద్యోగం చేయాలని నిర్ణయించుకున్న ఆమె.. ఉద్యోగం కోసం ఓఎల్‌ఎక్స్‌తో పాటు ఆన్‌లైన్ సైట్లలో దరఖాస్తులు చేసుకున్నది. రెండు నెలల కిందట ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేశాడు. ఓ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాను.. తన సంస్థలో ఉద్యోగం ఇస్తానంటూ చెప్పడంతో.. ఉద్యోగంలో చేరేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపింది. దీంతో అతడు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ తదితర వివరాలను ఆమె నుంచి తీసుకున్నాడు. ఆమెతో మాటలు కలిపి కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులు తెలుసుకున్నాడు. ఇబ్బందులు గురించి ఆమె చెప్పడంతో.. వెంటనే ఒక ఫ్యామిలీ ఫొటో.. ఇంటి ఫొటోను పంపించాలని అతడు చెప్పడంతో.. ఆమె పంపించింది. ఆ వివరాలను ముర్షాద్‌కు పంపించి.. దోషాలు తెలుసుకుంటానని చెప్పాడు. కొద్ది సేపటి తర్వాత కాల్ చేసిన అతడు.. మీ పిల్లలు చేతబడికి లోనయ్యారు.. చేతబడిని తొలగించుకోకుంటే చనిపోయే ప్రయాదం ఉన్నదని హెచ్చరించాడు. ఆందోళనకు గురైన బాధితురాలు.. చేతబడి తొలగించే మార్గం చెప్పాలని కోరగా.. ముర్షాద్ వద్ద ప్రత్యేక పూజలు చేయించాల్సి ఉంటుందని, ఇందుకు బాధితురాలికి సంబంధించిన అన్ని ఆభరణాలు 35 రోజుల పాటు పూజలో ఉంచాల్సి ఉంటుందని నమ్మబలికాడు. దీంతో సుమారు 10 తులాల బంగారు ఆభరణాలను అతడికి అందజేసింది. దీంతో పాటు పూజకు అవసరమయ్యే సామగ్రి, ఇతర ఖర్చుల కోసమంటూ పలుమార్లు రూ.1.13 లక్షల వరకు ఆన్‌లైన్‌లో వసూలు చేశాడు. అయితే, రెండునెలలు గడిచినా తనవద్ద నుంచి తీసుకున్న బంగారు ఆభరణాలు వెనక్కి ఇవ్వకపోగా.. ఫోన్ స్విచ్ఛాఫ్ ఉండటంతో బాధితురాలు మోసపోయినట్లు గుర్తించింది. గురువారం ఆమె ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
సికింద్రాబాద్ (04106), 5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, SBI ఆదురావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-500001, టెలిఫోన్: 040-23251900, ఫ్యాక్స్:040-23221865, ఇ-మెయిల్: sbi.04106@sbi.co.in

(ప్రతికూలాభిప్రాయం లేకుండా)
స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1)క్రింద)
(స్థిరాస్తులు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 1) **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ అధీకృత అధికారి మరియు ఇతర బ్యాంకులు అనగా 2) **పంజాబ్ నేషనల్ బ్యాంక్**, జోనల్ Sastra, హైదరాబాద్ శాఖ, 3) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సుల్తాన్ బజార్, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్స్, కోఠి, హైదరాబాద్ (UBIతో విలీనమైన ఇ-ఆంధ్రాబ్యాంక్‌గా) మరియు 4) **పృథ్వి ARC లిమిటెడ్**, (ఇండియన్ బ్యాంక్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్ ద్వారా రుణాలు ఇవ్వబడినది) యొక్క అధీకృత అధికారులు అయిన దిగువ సంతకందారు దిగువ ఇవ్వబడిన సంబంధిత బ్యాంకుల ద్వారా జారీ చేయబడిన డిమాండ్ నోటీసులలో తెలిపిన ప్రకారం సంబంధిత బ్యాంకులకు బకాయి మొత్తం తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: M/s. Variegate ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, ప్లాట్ నం.436, రోడ్ నం. 80, జూబ్లీ హిల్స్, ఫేజ్-III, హైదరాబాద్-500033, **హామీదారులు** :1. శ్రీ గునెడ్డి లక్ష్మణ శివారెడ్డి, తండ్రి శ్రీ జి. రవీంద్రనాథ రెడ్డి, విల్లా నెం.26, లుంబిని SLN స్ప్రింగ్స్, గచ్చిబౌలి, బిఎస్‌డి బొటానికల్ గార్డెన్, హైదరాబాద్-500032, 2) శ్రీ గునెడ్డి రవీంద్రనాథ రెడ్డి, ఇం.నం. 3-74, కస్నూర్ గ్రామం, సింహాద్రిపురం మండలం, కడప జిల్లా-516454. 3) శ్రీ కుడుముల ప్రదీప్ కుమార్ రెడ్డి, తండ్రి శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి, # 9-430, శ్రీనివాస నగర్, ప్రొద్దుటూర్, కడప జిల్లా-516360, 4) శ్రీ కుడుముల ప్రభాకర్ రెడ్డి, తండ్రి శ్రీ కుడుముల వెంకట మునిరెడ్డి, # 9-430, శ్రీనివాస నగర్, ప్రొద్దుటూర్, కడప జిల్లా-516360, 5) శ్రీమతి కోటిమ్ రెడ్డి అనిత, భర్త శ్రీ కోటిమ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్లాట్ నం. 255 & 256, ఫ్లాట్ నం. SA, డోయన్ హ్యాబిటాట్ అపార్ట్‌మెంట్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, 6) శ్రీ మాదాల సాయికుమార్, తండ్రి లేట్ మాదాల రామలింగేశ్వర రావు, ఫ్లాట్ నం. 404, 416-17, క్రియేటివ్ అనెక్స్ అపార్ట్‌మెంట్స్, మర్రిపాలెం, VUDA లేఔట్, విశాఖపట్నం, 7) మేనేజింగ్ డైరెక్టర్, Variegate హోటల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం. 564-A-17,3వ అంతస్తు, సెరీనిటీ వర్క్ స్పేస్, రోడ్ నం. 92, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500096. 8) యజమాని, Variegate లాజిస్టిక్స్ & వేర్ హౌసింగ్ కంపెనీ, ప్లాట్ నం. 436, ఫేజ్-III, రోడ్ నం.80, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033 వారిని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బ్యాంక్	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసుల ప్రకారం బకాయి మొత్తం	రిమార్కులు
SBI	06.01.2016	Rs. 50,62,79,525.38	31-12-2015 నాటికి + 01-01-2016 నుండి భవిష్యత్ వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులు
PNB	09.05.2016	Rs. 44,51,68,425.00	30-04-2016 నాటికి (29-02-2016 వరకు వర్తించు వడ్డీ)+ భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలు మరియు ఖర్చులు
UBI	09.11.2015	Rs.41,96,26,000.00	31-10-2015 నాటికి + 01-11-2015 నుండి భవిష్యత్ వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులు
e-AB (ప్రస్తుతంUBI)	02.09.2016	Rs 30,55,66,396.73	31-03-2016 నాటికి + 01-04-2016 నుండి భవిష్యత్ వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులు
పృథ్వి ARC లిమిటెడ్ (ఇండియన్ బ్యాంక్ ద్వారా ఇవ్వబడినది)	06.02.2016	Rs. 40,77,23,185.00	31-01-2016 నాటికి + 01-02-2016 నుండి భవిష్యత్ వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులు

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **04 మార్చి, 2024న స్వాధీనం చేసుకున్నారని** రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
చట్టంలో ఆదేశించిన విధంగా SARFAESI క్రింద చర్యలు చేపట్టుట కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరున, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు లెటర్ ZS/Variegate/506/2022 తేది: 25-10-2022 ప్రకారం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, హైదరాబాద్ వారు వారి మెయిల్ తేది: 22-12-2022 & లెటర్ 12041/VPPL/2023-24/721 తేది: 10-01-2024 ప్రకారం మరియు పృథ్వి ARC లిమిటెడ్ వారు లెటర్ 99:2022:01 తేది: 02-01-2023 & 02-01-2024 ప్రకారం సదరు విషయాలను ఇవ్వడం జరిగింది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు దిగువ తెలిపిన మొత్తాల కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతర బ్యాంకుల** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

బ్యాంక్ పేరు	29-02-2024 నాటికి మొత్తం బకాయి (DRT ఆదేశాల ప్రకారం)
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1,50,37,40,107.99 ప్లస్ 01-03-2024 నుండి 16.30%p.a రేటు వంతున భవిష్యత్ వడ్డీ ప్లస్ వ్యయాలు మరియు ఖర్చులు (రుణ గ్రహీత/హామీదారులు, కంపెనీచే చెల్లించబడిన మరియు ఆస్తుల వేలం అమ్మకం/ ఇతర విధానాలలో రాబట్టుకోబడిన ఏదైనా మొత్తం తగ్గించి)
పంజాబ్ నేషనల్ బ్యాంక్	1,14,67,72,437.43 ప్లస్ 01-03-2024 నుండి 12%p.a రేటు వంతున భవిష్